జడ్చర్లటౌన్ : 10వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కూతురు స్ఫూర్తిరెడ్డి

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాల అమలు

◆ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కూతురు స్ఫూర్తి ◆ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణుల జోరు

బాలానగర్, నవంబర్ 21 : ప్రతి నిత్యం ప్రజల అభ్యున్నతితోపాటు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడే లక్ష్మారెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీటీసీ ప్రదీప్‌కుమార్‌గౌడ్ అన్నారు. మండలంలోని ఉడిత్యాలలో మంగళవారం సర్పంచ్ మల్లేశ్‌యాదవ్‌తో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తూ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని గెలిపించా

బాలానగర్ : ఉడిత్యాలో ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ ప్రదీప్‌కుమార్‌గౌడ్

లని కోరారు. అదేవిధంగా మండలంలోని తిరుమలగిరిలో ఏఎంసీ చైర్‌పర్సన్ రజిని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జగన్‌పటేల్, జగన్‌నాయక్, శ్రీధర్‌గౌడ్, నరేందర్, లింగంయాదవ్ పాల్గొన్నారు.

రాజాపూర్‌లో..

రాజాపూర్, నవంబర్ 21 : కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్న హామీలను నమ్మి ఓటేస్తే మనం మోసపోతామని వైస్ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ అన్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా మంగళవారం మండల కేంద్రంతోపాటు ఖానాపూర్, ముదిరెడ్డిపల్లి, రాయపల్లి గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బచ్చిరెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహులు, మండల కోఅప్షన్ అల్తాప్, సత్యయ్య, గంగాధర్ గౌడ్, శేఖర్‌గౌడ్, శ్రీకృష్ణ, ముస్తాఫా, విజయ్‌రాథోడ్, వెంకట్‌రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

రాజాపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలంలోని రంగారెడ్డిగూడ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు మంగళవారం ఎంపీటీసీ అభిమన్యురెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆ యన కూతురు స్ఫూర్తిరెడ్డి మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలపై ఓటర్లను అవగాహన కల్పించి కారు గుర్తు ఓటువేసి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు స్ఫూర్తిరెడ్డికి శాలువా కప్పి స్వాగతం పలికారు. బీఆర్ఎస్ పార్టీకే మామద్దతు అంటూ ప్రకటించారు.

ఎంపీటీసీ గులాబీ కండువకప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి మన ప్రాంతానికి చేసింది ఏమిలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చకే మన గ్రామాలకు బీటీరోడ్లు, సీసీ రోడ్లు, అండర్‌డ్రైనేజీలు, తండాలను జీపీలను చేశారని గుర్తు చేశారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకూ కలిసికట్టుగా పని చేయాలని కోరారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, నవంబర్ 21 : మండల కేంద్రంతోపాటు కాకర్లపహాడ్, తీగల్‌పల్లి, ధర్పల్లి, కొల్లూరు, పోమాల తదితర గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గతంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌గౌడ్, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు శ్రీను, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చందర్‌నాయక్, మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పాశం కృష్ణయ్య, నాయకులు ఫాజిల్, కోట్ల రాజేశ్, నర్సింహులు, రఘు, సంపత్, ప్రకాశ్, సంజీవరెడ్డి, నర్సింహులు, గిరి, రఘుగౌడ్, చెన్నయ్య, బాలకిష్టయ్య, రాంరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాతను ఆశీర్వదించండి

రాజాపూర్ : బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు

నవాబ్ పేట : కొల్లూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి

◆ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తనయుడు స్వరణ్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న స్వరణ్‌రెడ్డి

నవాబ్‌పేట, నవంబర్ 21 : పదేండ్ల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తనయుడు స్వరణ్‌రెడ్డి యువనాయకులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన యూత్‌వింగ్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గడిచిన పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ ఎవరూ ఊహించని సాహసోపేతమైన పథకాలను అమలు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటెందుకు వేయాలో గ్రామాలకు వచ్చే నాయకులను ప్రశ్నించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారంటీల పేరుతో అమలుకు నోచుకోని పథకాలతో మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. వారి మోసపు గ్యారంటీలపై బీఆర్ఎస్ యువ నాయకులు గ్రామాల్లోని ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శీనయ్య, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు శ్రీను, యువ నాయకులు శివ, నవనీత రావు, మణివర్మ, నరేశ్, సంపత్‌కుమార్, ప్రకాశ్, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

‘సంక్షేమానికి’ ఓటేయాలి

◆ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను లక్ష మెజార్టీతో గెలిపించుకుందాం

మహబూబ్‌నగర్‌టౌన్ : క్లాక్‌టవర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 21 : తెలంగాణలో అమలువుతున్న సంక్షేమ పథకాలకు ఓటువేయాలని వక్ఫ్‌ప్రొటెక్షన్ కమిటీ కోఆర్డినేటర్ అన్వర్‌పాషా, బీఆర్ఎస్ మైనార్టీసెల్ పట్టణ అధ్యక్షుడు మోసీన్ అన్నారు. మంగళవారం వక్ఫ్‌ప్రొటెక్షన్ కమిటీ కో ఆర్డినేటర్ అన్వర్‌పాషా, ఖలీమ్ 29వ వార్డు మదీన మజీద్, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు మోసీన్ 43వ వార్డు రామ్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లో కౌన్సిలర్లు పటేల్‌ప్రవీణ్, కట్టార వికిషన్‌రెడ్డి, అనంతరెడ్డి, వనజా, నరేందర్, యాదమ్మ, పుష్పావతి, కిశోర్, రమ్మీత, శ్రీనివాసులు, షేక్‌ఉమర్, మునీర్, వార్డు నాయకులు ఇంటింటి తిరిగి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కారుగుర్తుకు ఓటు వేద్దాం

పాలమూరు, నవంబర్ 21 : మహబూబ్‌నగర్ రూరల్ మండలం కోడూర్, కోటకదిర, మాచన్‌పల్లి, జమిస్తాపూర్, ఓబులాయపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతుగా ప్రచారం చేపట్టారు. నియోజకవర్గంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేసిన అభివృద్ధిని, ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి జరుగుతున్న అభివృద్ధిని కొనసాగిద్దామని కోరారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, గ్రామాల సర్పంచులు రాంచంద్రయ్య, మల్లికార్జున్‌రెడ్డి, మల్లు రమ్య, చంద్రకళ, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు కోడూరులో ప్రచారం చేస్తున్న సర్పంచ్ శ్రీకాంత్‌గౌడ్

సమన్వయంతో పనిచేయాలి

జడ్చర్లటౌన్, నవంబర్ 21 : పోలింగ్ నిర్వహణలో ఏలాంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు సంజయ్‌కుమార్ మిశ్రా అన్నారు. జడ్చర్లలోని డాక్టర్ బీ.ఆర్. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పీవో, ఏపీవో, ఓపీవోల రెండో విడుత శిక్షణ శిబిరాన్ని మంగళవారం పోలీస్ పరిశీలకురాలు ఇళక్కియా కరునాగరన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ పార్టీలతో ముఖాముఖి మాట్లాడారు. పోలింగ్ పార్టీ అందరూ కలిసి బృందంగా శిక్షణ తీసుకోవడంతో పోలింగ్ నిర్వహణ సులభమవుతుందన్నారు. పోలింగ్ నిర్వహణలో సమన్వయం చేసుకుంటూ ఏలాంటి తప్పులు లేకుండా సులభంగా పోలింగ్ విధులు చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో జడ్చర్ల రిటర్నింగ్ అధికారి ఎస్. మోహన్‌రావు, పోలింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వయం ఉపాధి కోర్సులు

జడ్చర్లటౌన్, నవంబర్ 21 : ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు చదువుతోపాటు స్వయం ఉపాధి కోర్సులను అందుబాటులో తీసుకొచ్చామని జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పీయ చిన్నమ్మ అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బ్యూటిషియన్ సర్టిఫికెట్ కోర్సు ముగింపు కార్యక్రమంలో ఆమె హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు స్వయం ఉపాధి సర్టిఫికెట్ కోర్సులపై శిక్షణ అందిస్తున్నామని, శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.